మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 15.10.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 110 ॥ వెల (Price) రూ.6.50

త్రయోదశి

మంగళవారం, సూర్యోదయం: 6-09, సూర్యాస్తమయం: 5-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి రాత్రి 12-19 వరకు. నక్షత్రం: పూర్వాభాద్ర రాత్రి 10-08 వరకు. వర్జ్యం: ఉదయం 6-26 నుంచి ఉదయం 7-52 వరకు. రాహుకాలం: పగలు 2-57 నుంచి సాయంత్రం 4-25 వరకు. దుర్మహూర్తం: ఉదయం 8-30 నుంచి ఉదయం 9-17 వరకు, పునర్ దుర్మహూర్తం: రాత్రి 10-48 నుంచి రాత్రి 11-37 వరకు. అమృతకాలం: పగలు 2-59 నుంచి సాయంత్రం 4-25 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



## ఇజ్రాయెల్ ఆర్మీ బేస్‌పై హెజ్బొల్లా దాడి



- నలుగురు జవాన్ల మృతి
- ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్ హలేవి మృతి చెందినట్టు వార్తలు
- ఖండించిన ఇజ్రాయెల్ సైన్యం

› 7

## ఆర్థిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్



- డారెన్ ఏస్‌మోగ్లు, సైమన్ జాన్సన్, జేమ్స్ ఏ రాబిన్సన్‌కు అవార్డు
- దేశాల మధ్య ఆర్థిక అంతరాలపై పరిశోధనలకు పురస్కారం

› 7

• ప్రొఫెసర్ సాయిబాబాకు నివాళి



సోమవారం హైదరాబాద్‌లో ప్రొఫెసర్ సాయిబాబా భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నేతలు

# మూసీకి మరణశాసనం

## నదిని పణంగా పెట్టి, మూసీ సుందరీకరణ అంటూ ముఖ్యమంత్రి డ్రామాలు: కేటీఆర్


- లక్షన్నర కోట్లతో అభివృద్ధి అంటూనే నదినే ప్రమాదంలో పడేసే రాడార్‌కు అంగీకరిస్తారా?
- 2,900 ఎకరాల విస్తీర్ణంలో అడవుల విధ్వంసం
- దామగుండంలో ఏర్పాటుకు బీఆర్‌ఎస్ వ్యతిరేకం
- పర్యావరణవేత్తలతో కలిసి పోరాటం చేస్తం
- గంగోత్రికి ఓ న్యాయం..మూసీకో న్యాయమా?
- కేంద్రం ఒత్తిడి చేసినా పదేండ్లు నిలువరించినం
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

*మూసీ నదిని పణంగా పెడుతూనే సుందరీకరణ అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నడు. మూసీ పేరుతో వేలకోట్ల దోపిడీ చేయాలన్న ఆలోచనే తప్ప నిజంగా నది పరిరక్షణపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. దేశ రక్షణ విషయంలో తెలంగాణ ముందుంటుంది. జనావాసాలు లేనిచోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని వికారాబాద్ అడవుల్లో ఏర్పాటు చేసి నష్టం కలిగిస్తామంటే అంగీకరించే ప్రసక్తే లేదు. -కేటీఆర్*

హైదరాబాద్, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ) : వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో నావికాదళానికి (నేవీకి) సంబంధించిన వీఎల్‌ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటును తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. ఓవైపు మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ పేరుతో రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పూనే మరోవైపు మూసీ నదిని పూర్తిగా ప్రమాదంలో పడేసే రాడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలుపడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఇది ద్వంద్వ వైఖరి కాదా? అంటూ సీఎం › 2వ పేజీలో

## అమెరికా వద్దన్న రాడార్.. కావాలంటున్న కాంగ్రెస్ సర్కార్!

- వీఎల్‌ఎఫ్ రాడార్లను మూసేసిన అమెరికా, ఆస్ట్రేలియా, యూకే
- తీవ్ర అనారోగ్య సమస్యలపై ప్రపంచవ్యాప్తంగా భయాందోళనలు
- క్యాన్సర్, గుండెజబ్బులు, సంతాన సమస్యల ముప్పు?



(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ): సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన అమెరికా, ఆస్ట్రేలియా, యూకే, జర్మనీ, జపాన్ వంటి దేశాలే వీఎల్‌ఎఫ్ రాడార్ ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో రాష్ట్రంలో ఈ ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్‌కార్పెట్ వేయడం వివాదంగా మారింది. ఆస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్రంలో ఉడ్‌సైడ్ ఒమేగా అనే వీఎల్‌ఎఫ్ రాడార్‌ను 2015లో అక్కడి ప్రభుత్వం బాంబులు పెట్టి మరీ పేల్చివేసింది. అమెరికాలోని వర్జీనియాలో ఉన్న ఎన్‌ఏఏ ఆర్లింగ్టన్ › 2వ పేజీలో

### గంగకో న్యాయం.. మూసీకో న్యాయమా?

- గంగమ్మ జన్మస్థలం గంగోత్రి 'ఎకో-సెన్సిటివ్ జోన్'గా ప్రకటన
- ఎటువంటి నిర్మాణాలూ చేపట్టకుండా కేంద్రం నోటిఫికేషన్
- నదీతీరాల రక్షణకు నిబంధనలెన్నో..
- మూసీ విషయంలో మాత్రం ఇవేమీపట్టని ప్రభుత్వం

› 2

### నేవీ రాడార్‌కు నేడు శంపస్థాపన

భూమిపూజ చేయనున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్, సీఎం రేవంత్

### పీఎం, సీఎం మధ్య రాడార్ బంధం

- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై రాహుల్‌గాంధీ స్పందించాలి › 2
- ప్రజాభిప్రాయం లేకుండానే వీఎల్‌ఎఫ్‌కు శంకుస్థాపనా?
- దామగుండం పరిరక్షణ రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు



## శివుడి కన్నా సురేఖ ఎక్కువా?

- వేములవాడలో మంత్రి కోసం రాజన్న నైవేద్య సేవకు బ్రేక్
- ఆలయ అధికారుల అత్యుత్సాహం
- పూజలు పూర్తయ్యాకే అరగంట ఆలస్యంగా స్వామికి నివేదన

› 11



## ప్రభుత్వ పథకాలు కాంగ్రెసోళ్లకే ఇస్తం

- వాళ్లు చెప్పింది చెయ్యకుంటే నా ఉద్యోగం ఊడుతది
- కాంగ్రెస్ నాయకులు వచ్చి చెప్తేనే దరఖాస్తులపై సంతకం పెడ్తా
- ఎస్సీ రుణాలు కాంగ్రెస్‌వాళ్లకే ఇవ్వాలని మాకు ఆదేశాలున్నయ్
- సామాన్యుడితో ఫోన్‌లో సంగారెడ్డి జిల్లా మునిపల్లి ఎంపీడీవో
- సోషల్ మీడియాలో ఆడియో వైరల్

› 11

• కరెంటు కోతలపై కన్నెర్ర



ప్రతిరోజూ 3,4 గంటలపాటు కరెంటు కోతలు విధిస్తుండటంతో పంటలు ఎండిపోతున్నాయని ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల రైతులు ఆందోళన వ్యక్తంచేశారు. సోమవారం గుండాయి సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేసిన రైతులు మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు.

## పారిశ్రామిక వాడల్లో పవర్ కట్‌కట!

- అప్రకటిత కరెంటు కోతలతో ఉత్పత్తులపై ప్రభావం
- వేసవికి నాలుగు నెలలముందే కరెంటు తిప్పలు › 12
- మున్ముందు పరిస్థితిపై పారిశ్రామికవేత్తల ఆందోళన



## కాన్పుకోసం వస్తే ఏడు గంటల నరకయాతన!

- డెలివరీ కోసం దవాఖానకు గర్భిణులు
- ఆపరేషన్‌కు సిద్ధం చేసిన సిబ్బంది
- ఏడు గంటలపాటు పత్తా లేకుండా పోయిన మత్తు వైద్యుడు
- హుజూరాబాద్ దవాఖానలో ఘటన
- ముఖ్యమంత్రీ గర్భిణుల ఆవేదన వినబడతున్నదా?: హరీశ్‌రావు › 10

## ఆరు గ్యారెంటీలపై పోస్ట్‌కార్డ్ పోరు

- పథకాలు అమలు చేయాలని కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, సోనియాకు ముక్రా(కే) వాసుల ఉత్తరాలు
- 3 భాషల్లో లేఖలు.. పది నెలల పాలనపై ఆగ్రహం

### కాంగ్రెస్ మోసంపై ప్రజాగ్రహం తెలుసుకో రాహుల్..

### ముక్రా(కే) వాసుల చైతన్యమే అందుకు సాక్ష్యం: కేటీఆర్

ఆదిలాబాద్, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ) : ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని ముక్రా(కే) గ్రామస్థులు పది నెలల కాంగ్రెస్ పాలనపై ఆగ్రహాన్ని ప్రదర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలంటూ సోమవారం వినూత్న నిరసన చేపట్టారు. పోస్టుకార్డుల ద్వారా తమ ఆగ్రహాన్ని ఢిల్లీ హస్తం పార్టీ పెద్దలకు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలంటూ కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, సోనియా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మూడు భాషల్లో ఉత్తరాలు రాశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు › 10వ పేజీలో



## ఇద్దరు ఆటోడ్రైవర్ల ఆత్మహత్య

- ఆటో నడువక అప్పులపాలు
- నిజామాబాద్ జిల్లాలో ఇద్దరు కార్మికుల బలవన్మరణం
- వేర్వేరు చోట్ల గోదావరి నదిలో దూకి ఆత్మహత్య

› 10





## అదానీ-మోదీ.. మధ్యలో కెన్యా!

- అదానీ గురించి మోదీ ప్రత్యేకంగా చెప్పారు
- మోదీ ఆహ్వానిస్తేనే గుజరాత్‌లో పర్యటించా
- కెన్యా మాజీ ప్రధాని రైలా ఒడింగా వెల్లడి
- నైరోబీ నిరసనల వేళ కీలక వ్యాఖ్యలు › 7
- శ్రీలంకలోనూ అదానీ కోసం మోదీ ఆరాటం
- అదానీ కోసం భారత దౌత్య సంబంధాలను ప్రధాని మోదీ తాకట్టు పెట్టారు: విపక్షం

## గ్రూప్-1 మెయిన్ హాల్‌టికెట్ల విడుదల

- వెబ్‌సైట్లో పెట్టిన టీజీపీఎస్సీ › 10
- 21 నుంచి 27 వరకు పరీక్షలు


## మున్సిపాలిటీలుగా మరో 12 గ్రామాలు

- పలు జిల్లాల నుంచి ఎంపిక
- సర్పంచ్‌లు లేని కాలంలో పంచాయతీల తీర్మానాలు
- ప్రజలు వ్యతిరేకిస్తున్నా స్థానిక ఎమ్మెల్యేల ఒత్తిడి › 11
- పన్నుల భారం పడుతుందని గ్రామీణుల ఆందోళన

# మూసీ బుల్డోజర్లకు స్టేఆర్డర్ బ్రేకులు!

- కూల్చివేతల బాధితులకు హైకోర్టు భరోసా
- మూకుమ్మడిగా కోర్టును ఆశ్రయిస్తున్న ప్రజలు
- ఇప్పటికే 100 వరకు స్టేటస్‌కో ఉత్తర్వులు జారీ
- ఇండ్ల ముందు అతికించిన యజమానులు
- సర్కార్‌కు మూసీ పరీవాహక బస్తీల షాకులు

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 14(నమస్తే తెలంగాణ): మూసీ ప్రక్షాళన పేరిట కూల్చివేతలకు సిద్ధమైన రేవంత్‌రెడ్డి సర్కార్‌కు మూసీ పరీవాహక ప్రజలు షాకులిస్తున్నారు. తమ ఇండ్లను కూల్చవద్దంటూ కోర్టులను ఆశ్రయిస్తున్నారు. రేపోమాపో రెండో దఫా కూల్చివేతలకు ప్రభుత్వం సిద్ధమైన నేపథ్యంలో కోర్టుల ద్వారా స్టే ఆర్డర్లు తెచ్చుకుంటున్నారు. మూసీ అభివృద్ధి పేరిట ప్రభుత్వం పేద, మధ్య తరగతి వర్గాలకు › 2వ పేజీలో





తమ ఇంటిని కూల్చకుండా హైకోర్టు స్టే జారీ చేసిందని పేర్కొంటూ గోడపై రాసిన ఓ ఇంటి యజమాని

• బాధితులకు అండగా కోర్టులు


ఎలాంటి దిశానిర్దేశం, పారదర్శకత, ప్రణాళికలు లేకుండానే మూసీ పరీవాహక ప్రాంతాల్లో ప్రభుత్వం కూల్చివేతలకు దిగుతున్నది. ఈ క్రమంలో రివర్ బెడ్, ఎఫ్‌ఆర్‌ఎల్ హద్దులను ఏ ప్రామాణికతతో గుర్తించి మార్కింగ్ చేశారనేది ఇప్పటికీ ప్రశ్నార్థకంగానే ఉంది. ఈ క్రమంలో అన్ని అనుమతులతో ఎప్పుడో నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేసేందుకు అంగీకరించని యజమానులు కోర్టులను ఆశ్రయించి ప్రభుత్వ దూకుడుకు ముకుతాడు వేస్తున్నారు. ఇప్పటి వరకు 100 మందికిపైగా స్టే ఆర్డర్లు తెచ్చుకున్నట్టు తెలిసింది.



## భారత్‌తో కెనడా కయ్యం

› 7

- మరోసారి తెరపైకి నిజ్జర్ హత్య కేసు
- భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్‌ను అనుమానితుడిగా పేర్కొన్న ట్రూడో సర్కార్
- కెనడా ప్రభుత్వానివి అసంబద్ధ ఆరోపణలు
- అవి ఓటుబ్యాంకు రాజకీయాలు: భారత్
- కెనడా నుంచి దౌత్యవేత్తల ఉపసంహరణ
- ఆరుగురు కెనడా దౌత్యవేత్తల బహిష్కరణ




## పత్తి కొనుగోళ్లు ఏమాయె?

- రాష్ట్రంలో నేటికీ ఏర్పాటుకాని సీసీఐ కొనుగోలు కేంద్రాలు
- సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ లేదు.. జిన్నింగ్ మిల్లులతో ఒప్పందాల్లేవు
- పల్లెల్లో దళారుల రాజ్యం.. తక్కువ ధరకు పంట విక్రయం
- మద్దతు ధర రూ.7,521.. 'ప్రైవేట్' చెల్లిస్తున్నది 6,500
- సర్కారు భరోసా లేక మార్కెట్‌పై రైతాంగం ఆందోళన › 12
- రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల టన్నుల పత్తి దిగుబడి అంచనా



› 3

## గిదేం బాదుడు?

- బస్సుల సంఖ్య పెంచకుండా.. టికెట్ ధరలు పెంచడమేంది?
- పండుగ సంతోషం లేకుండా చేయడమేనా ప్రజాపాలనా?
- ఆర్టీసీ టికెట్ ధరల పెంపుపై మాజీ మంత్రి హరీశ్ ఆగ్రహం

## ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చేదాకా కాలేజీల బంద్

- పెండింగ్ బకాయిలు చెల్లించేవరకు నిరవధిక మూత
- ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్య సంఘం నిర్ణయం
- దసరా దాటినా సర్కార్ స్పందించకపోవడంపై ఆగ్రహం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 76 కాలేజీలు బంద్ › 8